بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 08.06.2018 (Telugu)**

## రమజాన్ మాసము వచ్చినప్పుడు స్వర్గ ద్వారములు తెరువబడుతాయి, నరక ద్వారములు మూయబడుతాయి, ఈ రోజులను సద్వినియోగం చేసుకున్న వారు అదృష్టవంతులు నేడు అడుగడుగున అశ్లీల సామాగ్రి గలదు, అనవసర, వృథా వస్తువులు గలవు, టి.వి., ఇంటర్నెట్, మీడియా మొదలగు అనవసర, వృథా కార్యక్రమముల నుండి కేవలం రమజాన్ నెలలోనే కాక శాశ్వతంగా దూరముండుటకు ప్రతి అహ్మది ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరమునన్నది.

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.06.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్ ఆరాఫ్ ఆధ్యాయపు 157వ సూక్తిని పఠించి దాని అనువాదము వినిపించిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَآ اِلَيْكَ ؕ قَالَ عَذَابِيْٓ اُصِيْبُ بِهٖ مَنْ اَشَآءُ ۚ وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ؕ فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ ۝

అనువాదము: మా కొరకు ఈ ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకే (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. అతడు అల్లాహ్ ఇట్లనెను. నేను కోరిన వానికి విధించునది నా శిక్ష. ప్రతి దానిని ఆవరించియున్నది నా అనుగ్రహము. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్యమొనరింతును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. తమ దాసులపై అల్లాహ్ తఆలా ఉపకారములు విచిత్రమైనవి. అతని అనుగ్రహము అన్నిటిని ఆవరించియున్నది. రహ్మత్ అనగా నిర్మలమగుట, అనుగ్రహించుట, అనుగ్రహము అధికమగుట. అనగా అల్లాహ్ తఆలా తన దాసులతో నిర్మలము, క్షమాగుణముతో అంతులేకుండా వ్యవహరించును. అల్లాహ్ తఆలా అనుగ్రహ భావము, ఈ వ్యవహారము ఎంత ఎక్కువున్నదనగా ప్రతి వస్తువును ఆవరించివున్నది. అతని అనుగ్రహములో రహ్మానియ్యత్, రహీమియ్యత్ రెండూ వున్నవి. అతని రహ్మానియ్యత్ అనగా అడగకుండానే అనేక వస్తువులను ప్రపంచములో మానవుని కొరకు పుట్టించెను. రహీమియ్యత్ అనగా అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించేవారికి, అతని ఆదేశములను పాటించేవారికి, అతని ముందు మోకరిల్లే వారికి కలిగించును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. దాసులను శిక్షించుట నా ఉద్దేశము కాదు. నరకమునకు గురి చేసి శిక్షించవలసినచో మానవున్ని ఎందుకు పుట్టించినాడని కొందరికి చాలా అపోహ కలుగును. ఇది నా ఉద్దేశము కాదని అల్లాహ్ తఆలా అనెను. తమ తప్పుడు పనులలో హద్దులు దాటిన వారు నా నరకము, శిక్షకు అర్హులౌతారు. కాని నా ఈ నరకము కూడ తాత్కాలికమైనదే. సంస్కరణ కొరకే. తుదకు ఒకప్పుడు నరకవాసులు కూడ నా విశాల అనుగ్రహముతో భాగము పొందుదురు. వారి శిక్ష అంతమగును. అల్లాహ్ అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత కూడ. అతడు తన అనుగ్రహము, క్షమాగుణపు చద్దరు కప్పి మనలను లెక్కలు చేయకుండానే క్షమించవచ్చును. కాని నేను ధర్మమును పాటించువారిని, జకాత్ చెల్లించువారిని, అల్లాహ్ తఆలా ఆదేశములను వాటి హక్కు చెల్లించుచు పాటించేవారిని, నమ్మకముతో ఆచరించేవారిని, అల్లాహ్ తఆలా సూక్తులను పూర్తిగా నమ్మేవారిని తప్పక వారి హక్కుగా నా అనుగ్రహ చద్దరులో చేర్చుకుందును. మరో చోట ఇట్లనెను. اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ۝ అనగా అల్లాహ్ తఆలా అనుగ్రహము నిశ్చయముగా ఉపకారులకు దగ్గరగా వున్నది. నిబంధనలన్నిటిని పాటించుచు తమ పనులు చేసేవారే ఉపకారులు. ధర్మ నియమములను పూరించువారు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారు, అల్లాహ్ తఆలా సంకేతములను పూర్తిగా విశ్వసించేవారు, అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లు వారికి అల్లాహ్

తఆలా అను(గ్రమము లభించును. కనుక అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు, ధర్మమును ఆచరించుచు, విశ్వాసములో సంపూర్ణులగుటకు శతవిధాలా కృషి చేయవలెను. ఇక్కడ అల్లాహ్ తఆలా మొదటి విషయము దైవభీతి తెలిపెను. వాస్తవానికి దైవభీతిని సరిగ్గా అర్థము చేసుకున్నచో ఇతర పుణ్యములన్నియు దాని పరిధిలోకే వచ్చును. దీని గురించి హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. దైవభీతి సూక్ష్మ మార్గములను అనుసరించుటలోనే మానవుని ఆధ్యాత్మిక అందము గలదు. దైవభీతి సూక్ష్మ మార్గములనగా ఆధ్యాత్మిక అందమైన నిర్మలమైన గుర్తులు, చూడచక్కని మార్గములే. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో దైవభీతిని దుస్తులుగా పేర్కొనెను. 'లిబాసుత్తఖ్వా' అను పదము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ఇందులో గలచ సంజ్ఞ ఏమనగా ఆధ్యాత్మిక అందము, ఆధ్యాత్మిక సౌందర్యము దైవభీతితోనే ఏర్పడును. అల్లాహ్ తఆలా సకల న్యాసములు, విశ్వాస ప్రతిజ్ఞ, ప్రాణుల సమస్త న్యాసములు, ప్రతిజ్ఞను సాధ్యమైనంత వరకు గౌరవించవలెను. అనగా వాటి సూక్ష్మాతి సూక్ష్మ కోణములను కూడ శతవిధాలా పాటించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ప్రమాణమును మానవుడు పొందినచో అల్లాహ్ తఆలా అను(గహము దాసునిపై హక్కుగా ఏర్పడును. నేను చెప్పినట్లు హక్కుగా అల్లాహ్ తఆలాతో ఏమైనా తీసుకొనుటకు మానవునికి సాధ్యము కాదు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మిగిలిన రమజాన్ చివరి వారములో మనమున్నాము. ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. రమజాన్ మాసము వచ్చినప్పుడు స్వర్గ ద్వారములు తెరువబడుతాయి, నరక ద్వారములు మూయబడుతాయి. దీని నుండి కూడ విశ్వాసులే ప్రయోజనము పొందుతారు. సరియైన రీతిలో విశ్వసించేవారు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారే ప్రయోజనము పొందగలరు. మరో సందర్భమున ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. విశ్వాస నియమములను పాటించుచు, పుణ్యమునాశించుచు రమజాన్ రాత్రులలో లేచి నమాజ్ చదివిన వారి గత పాపములు క్షమించబడును. ఈ రోజులను సద్వినియోగం చేసుకున్న వారు అదృష్టవంతులు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. చివరి రోజులలో లైలతుల్ ఖదర్‌ను అన్వేషించాలని అల్లాహ్ తఆలా మనకు సూచించుట కూడ మన అదృష్టమే. తద్వారా గతము కంటే ఎక్కువ దుఆలు ఆమోదించబడును. ఇది మన హక్కు కాదు. తన దాసులు సమీపమునకు చేరుటకు ప్రోత్సహించుటకు ఇది అతని అను(గహమే. ఇది కూడ అతని అను(గహ విశాలతే. మరో హదీసులో ఇట్లు గలదు. రమజాన్ మొదటి పది రోజులు అను(గహ పూరితమైనవి. మధ్య పది రోజులు క్షమాగుణము కలిగినవి. చివరి పది రోజులు నరకము నుండి మోక్షము పొందునవి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కరుణ రమాజన్ మొదటి పది రోజుల వరకు పరిమితం కాక మొదటి పది రోజుల నుండి రెండవ పది రోజులలో కూడ ప్రవేశించుచున్నది, రెండవ పది రోజుల నుండి మూడవ పది రోజులలో కూడ ప్రవేశించుచున్నది. మానవుడు ధర్మమును పాటించినంత వరకు శాశ్వతంగా అతని వెంట వుండును. ఇదే విధముగా అతని క్షమాగుణము కేవలం మధ్య పది రోజుల వరకే పరిమితం కాక రమజాన్ చవిరి వరకు, దానిని దాటి కూడ అది కొనసాగును. నరకము నుండి దూరముండుట అనగా కేవలం ఈ పది రోజులలోనే దూరముండక అల్లాహ్ తఆలా అను(గహముతో లబ్ది పొందుచు, అల్లాహ్ తఆలాతో క్షమాపణ కోరుచు రమజాన్ దాటిన తర్వాత కూడ నరకము నుండి దూరముండును. రమజాన్ తరువాత మనము ధర్మమును వీడినచో మానవుడు తన చుట్టు రక్షణాత్మక కోట నిర్మించుకొని దానిని స్వయముగా బద్దలు కొట్టుటయే అగును. కనుక అల్లాహ్ తఆలా అను(గహము కొన్ని రోజల వరకు పరిమితం కాదు, అతని క్షమాగుణము కూడ కొన్ని రోజుల వరకు పరిమితం కాదు, అతని నరకము నుండి మోక్షము కూడ పరిమితం కాదు.

నేను పఠించిన ఈ సూక్తుల వివరణలో హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. నేను కోరిన వానిని శిక్షింతును. నా అను(గహము ప్రతి వస్తువును ఆవరించివున్నది. అన్ని రకాల అన్యారాధన, అవిశ్వాసము, దుష్కర్మల నుండి దూరముండుచు, జకాత్ చెల్లించువారికి, మా సంకేతములను విశ్వసించేవారికి నా అను(గహమును వ్రాయుదును. ఇక్కడ ధర్మమును మూడు పదములలో వారు వివరించిరి. అన్యారాధన నుండి దూరముండుట, అవిశ్వాసము నుండి దూరముండుట, దుష్కర్మల నుండి దూరముండుట. నేడు అడుగడుగున అశ్లీల సామా(గి గలదు, అనవసర, వృథా వస్తువులు గలవు, టి.వి., ఇంటర్నెట్, మీడియా

మొదలగు అనవసర, వృథా కార్యక్రమముల నుండి కేవలం రమజాన్ నెలలోనే కాక శాశ్వతంగా దూరముండుటకు ప్రతి అహ్మది ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. ఈ వస్తువులు నవయువకులతో పాటు పెద్దల ఆలోచనలను కూడ చెడగొట్టుచున్నవి. ప్రవర్తనలు కూడ చెడిపోవుచున్నవి. ప్రజలు విశ్వాసము నుండి దూరమగుచున్నారు. కనుక ఇటు వైపు ప్రతి అహ్మది శ్రద్ధ చూపించవలెను. ఈ వస్తువులను సరియైన రీతిలో, జాగ్రత్తగా వినియోగించవలెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ సూక్తితో తెలియునదేమనగా అనుగ్రహము సాధారణమైనది, విశాలమైనది. దైవ చట్టమును దాటినప్పుడే ఆగ్రహమను లక్షణము తన పని మొదలు పెట్టును. అల్లాహ్ తఆలా చట్టమును దాటిన వారినే అల్లాహ్ తఆలా శిక్షించును. ఈ శిక్ష కూడ సంస్కరణ కొరకే. తుదకు అల్లాహ్ తఆలా అనుగ్రహము విజయము పొందును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మానవుడు పశ్చత్తాపము పడుచున్నప్పుడు, క్షమాపణ యాచించుచున్నప్పుడు, రోధించుచున్నడు, దుఆలు కోరుచున్నప్పుడు, అల్లాహ్ తఆలా హక్కు పూర్తిగా చెల్లించుచున్నప్పుడు అల్లాహ్ తఆలా తప్పక శిక్షించాల్సిన అవసరం ఏమియును లేదు. అతడు అనుగ్రహమును తనపై విధించుకొనెను. అతని అనుగ్రహము అతని ఆగ్రహముపై విజయము సాధించును. అప్పుడు ఆగ్రహము మాయమైపోవును.

ఇస్తిగ్ఫార్ వాస్తవమును తెలుపుచు వారిట్లనిరి. ఇస్తిగ్ఫార్ నిజమైన, వాస్తవ అర్థమేమనగా మానవ బలహీనత ఏదియును ప్రత్యక్ష్యము కాకూడదని అల్లాహ్ తఆలాతో మనవి చేయుట. స్వభావమునకు అల్లాహ్ తఆలా శక్తినిచ్చుగాక! తన సహాయ, సహకార పరిధిలోకి తనను చేర్చుగాక! మానవున్ని అల్లాహ్ తఆలా పుట్టించినట్లే అతని బాహ్యాంతర సర్వ శక్తులను అతడే పుట్టించిన విధముగా అతడు వాటిని కొనసాగించును కూడ. అనగా అతడు పుట్టించిన దానిని తన సహకారముతో కొనసాగించును కూడ. ఫాతిహా అధ్యాయములో ఈ విషయము వైపే ఇట్లు సంజ్ఞ చేయబడెను. ○اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ అనగా మేము నిన్నే ఆరాధింతుము. నీ పాలన, రక్షణచే మాకు సహాకారము లభించాలని, మోసపోకుండా చూడాలని నీ తోనే సహాయము అర్థింతుము. బలహీనత ఏర్పడి మేము ఆరాధన నుండి దూరము కాకూడదు. ఇస్తిగ్ఫార్ అంశమును ఇంకా వివరించుచు వారిట్లనిరి. కొందరికి పాపము గురించి తెలియును కాని మరికొందరికి పాపము గురించి తెలియనే తెలియదు. అందుకే సదా ఇస్తిగ్ఫార్‌ను తప్పనిసరి చేయుచు మానవుడు ప్రతి పాపము అనగా బాహ్యమైనది లేదా గుప్తమైనది, అతనికి తెలిసినను తెలియక పోయినను, చేతులు, కాళ్లు, నాలుక, ముక్కు, చెవులు, కనులకు చెందిన అన్ని రకాల పాపముల నుండి ఇస్తిగ్ఫార్ చేయవలెను. ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం ఈ దుఆ చదువవలెను. ○رَبَّنَا ظَلَمۡنَاۤ اَنۡفُسَنَا ٜ وَاِنۡ لَّمۡ تَغۡفِرۡ لَنَا وَتَرۡحَمۡنَا لَنَکُوۡنَنَّ مِنَ الۡخٰسِرِیۡنَ ఇది ఆదిలోనే ఆమోదించబడెను. అనగా ఓ అల్లాహ్ తఆలా! మేము మా ప్రాణములపై దౌర్జన్యము చేసినాము. నీవు మమ్ములను క్షమించకపోయినచో, మమ్ములను అనుగ్రహించకపోయినచో మేము నష్టపోవువారిలో చేరిపోతాము. నిర్లక్ష్యముతో జీవితము గడపకుము. నిర్లక్ష్యముతో జీవితము గడపువాడు ఏదో ఒక పెద్ద ఆపదలో చిక్కుకునే ప్రమాదమున్నది. ఏ ఆపద దైవాదేశము లేనిదే రాదు. అందుకే నాకీ విధముగా దైవవాణితో దుఆ నేర్పించబడెను. -رب کل شیء خادمك رب فاحفظنی وانصرنی وارحمنی అనగా ప్రతి వస్తువు నీ సేవకే గలదు. కనుక నన్ను రక్షించుము, నాకు సహకరించుము, నన్ను అనుగ్రహించుము.

ఇస్తిగ్ఫార్, తౌబహ్ (పశ్చత్తాపము)ను స్పష్టము చేయుచు వారిట్లనిరి. ఇస్తిగ్ఫార్ అల్లాహ్ తఆలాతో పొందబడు సహాయము, శక్తి. తౌబహ్ ఎందుకనగా మేము చేసిన క్షమాపణ దుఆపై మమ్ము స్థిరముగా వుంచుము. అల్లాహ్ తఆలాతో సహాయము కోరినచో అల్లాహ్ తఆలా ఒక శక్తినిచ్చును. ఆ శక్తి తర్వాత మానవుడు తన పాదముపై నిలబడును. పుణ్యములు చేయుటకు అతనిలో ఒక శక్తి ఏర్పడును. తౌబహ్‌ను ఇంకా వివరించుచు వారిట్లనిరి. తౌబహ్ అనగా అరబ్బి నిఘంటువులో తిరిగి వచ్చుట. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలాకు ఒక నామము తవ్వాబ్ అని కూడ గలదు. అనగా ఆర్తత్రాణ పరాయణుడు. దీని భావమేమనగా మానవుడు పాపములను వీడి, సహృదయముతో అల్లాహ్ తఆలా వైపు తిరిగి వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా అంతకు మించి అతని వైపు వచ్చును.

నిజమైన తౌబహ్ నిబంధనలను తెలుపుచు వారిట్లనిరి. నిజమైన తౌబహ్ కొరకు మూడు నిబంధనలు గలవు. ఒకటవ విషయము: చెడు ఆలోచనలు కలిగే విషయములన్నిటి నుండి మానవుడు తన మెదడును పరిశు

భ్రమము చేసుకోవలెను. రెండవ విషయము: ఏదైనా తప్పుడు పని లేదా చెడు వైపు శ్రద్ధ కలిగినప్పుడు సిగ్గు, పశ్చత్తాపము కలుగవలెను. మూడవ విషయము: నేను ఆ పాపములకు దరి చేరనని దృఢంగా సంకల్పించవలెను. అనంతరం దానిని పాటించుటకు సంపూర్ణ సంకల్పముండవలెను. దుఆ కూడ చేయవలెను. అప్పుడు ఈ పాపములు అంతమైపోవును. వాటి బదులు పుణ్యములు ఏర్పడడం మొదలగును.

ఇస్తిగ్ఫార్, తౌబహ్ ద్వారా నరకము నుండి మోక్షము పొందుటను వివరించుచు వారిట్లనిరి. తౌబహ్‌తో మానవుని ప్రపంచము, పరలోకము రెండు చక్కబడును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. رَبَّنَآ اٰتِنَا فِی الدُّنۡیَا حَسَنَۃً وَّ فِی الۡاٰخِرَۃِ حَسَنَۃً وَّ قِنَا عَذَابَ النَّارِ ۝ అనగా ఓ మా పోషకుడా! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము. పరలోకము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము. వాస్తవానికి రబ్బనా అను పదములో తౌబహ్ వైపు ఒక సూక్ష్మ సంజ్ఞ గలదు. ఎందుకనగా గతములో సృష్టించుకొన్న ఇతర ప్రభువులను వీడి ఈ పోషకుని వైపు వచ్చుటను రబ్బనా అను పదము సూచించును. కనుక ఈ పదము వ్యాకులత, కలత లేనిదే మానవుని నుండి వెలువడదు. అల్లాహ్ తఆలాను తన పోషకునిగా చేసుకున్న వారు తప్ప మరెవరు ఈ పదమును పలుకలేరు. తమ పోషకుని ముందు ఇతర తుచ్ఛ పోషకులు అసత్యమని వారికి తెలుసు. ప్రళయ దినమున ఏర్పడే అగ్ని మాత్రమే అగ్ని కాదు. ప్రపంచములో కూడ వేలాది రకాల అగ్ని గలదని సుదీర్ఘ ఆయువు పొందిన వారు చూస్తారు. అన్ని రకాల అగ్ని నుండి మమ్ము రక్షించుము. మేము నిన్నే నమ్ముకున్నందున మానవుని జీవితమును ఇబ్బందికరంగా మార్చే అగ్ని, మానవునికి అగ్ని వలె బాధ కలిగించే విషయముల నుండి మమ్ములను రక్షించుము.

మన జమాఅత్ ఈ దుఆ తరచుగా చదవాలని ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూచించివుండిరి. رَبَّنَآ اٰتِنَا فِی الدُّنۡیَا حَسَنَۃً وَّ فِی الۡاٰخِرَۃِ حَسَنَۃً وَّ قِنَا عَذَابَ النَّارِ ۝ కనుక ఇటు వైపు మనము కూడ శ్రద్ధ వహించవలెను. తద్వారా అల్లాహ్ తఆలా తన అనుగ్రహములో తీసుకొని మనలను అన్ని రకాల ప్రాపంచిక, పరలోక అగ్ని నుండి రక్షించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపిన దాని సారాంశమేమనగా ఓ దాసులారా! నా నుండి నిరాశ చెందకుము. నేను అపారదయామయుడను, పరమకారుణ్య మూర్తి, తప్పులను దాచిపెట్టేవాడిని, క్షమాగుణ ప్రపూర్ణుడను. అందరి కంటే ఎక్కువ మిమ్ములను అనుగ్రహించువాడను. నేను మిమ్ములను అనుగ్రహించిన విధముగా ఎవరు అనుగ్రహించలేరు. నా వైపు వచ్చిన వాడు నా ద్వారమును తెరిచి వున్నట్లు పొందును. పర్వతములను మించి పాపములున్నను తౌబహ్ చేయువాని పాపములను నేను క్షమించెదను. నా అనుగ్రహము మీపై చాలా వున్నది. ఆగ్రహము తక్కువున్నది. ఎందుకనగా మీరు నా ప్రాణులు. నేను మిమ్ములను పుట్టించినాను. అందుకే నా అనుగ్రహము మిమ్ములందరిని ఆవరించివున్నది.

నిష్కల్మషముగా అల్లాహ్ తఆలా వైపు వెళ్లేవారిగా, అతని ధర్మమును పాటించువారిగా, తమ విశ్వాసము, నమ్మకములో ముందడగు వేయువారిగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! తద్వారా మనము అతని అనుగ్రహము నుండి సదా భాగ్యము పొందగలము. అతని అనుగ్రహము నుండి నిరాశులయ్యే సమయము ఎన్నడు రాకూడదు. తమ దుష్కర్మల వలన అతని శిక్షకు గురికాకూడదు. అల్లాహ్ తఆలా అనుగ్రహ దృష్టి మనపై సదా పడుచుండు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................